విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 346 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/-



-మిగతా

## మున్సిపల్ ఎన్నికలు

# ఎందుకు ఆలస్యం.?

## ఆరా తీసిన హైకోర్టు



- –తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు
- –విచారణను జులై 11కి వాయిదా
- – ఆరా తీసిన హైకోర్టు
- – ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు


**హైదరాబాద్–ప్రజా స్వేచ్ఛ**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్‌ను హైకోర్టు కోరింది. మున్సిపల్ సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసిన ప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియజేయాలని ఆదేశించింది. గత మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్‌లు చర్యలు తీసుకోవడం లేదంటూ అదే మున్సిపాల్టీలోని నటరాజ్‌నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు సముందర్ పెల్లి రాజేందర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.విజరుసేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని చెప్పేందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను జులై 11కి వాయిదా వేశారు.

**ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు : హైకోర్టు తీర్పు**

హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి గతంలో 3.7 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. భూమిని కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవోను రద్దు చేసింది. ఐఏఎంసీ నిర్వహణకు రూ.3 కోట్ల నిధులను కేటాయింపునకు వెలువడిన మూడు జీవోలను ఆమోదించింది ఐఏఎంసీకి 3.70 ఎకరాల భూమి, నిర్వహణ నిమిత్తం ఆర్థిక సాయంగా రూ. మూడు కోట్ల చెల్లింపులకు విడుదల చేసిన మూడు జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యంృట శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే 83/1లో 3.70 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో 126ను జారీ చేసింది. ఐఏఎంసీ నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఏటా రూ.3 కోట్ల నిధుల విడుదలకు సంబంధించిన జీవోలు 76, 6, 365ను కూడా జారీ చేసింది. వీటిని కొట్టేయాలంటూ అడ్వొకేట్లు వెంకట్రామిరెడ్డి, కోటి రఘునాథరావు వ్యక్తిగత హోదాలో పిల్స్ వేశారు. దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో.. ల్యాండ్ రెవెన్యూ రూల్స్ 1975 నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించి భూకేటాయింపు చేసింది, ఐఏఎంసీ కంపెనీల చట్టం కింద నమోదు కాలేదు. దీని ప్రకారం కూడా భూకేటాయింపు చెల్లదు. ప్రభుత్వ భూమిని ప్రయివేట్ సంస్థకు ఉచితంగా బదిలీ చేయడానికి వీల్లేదు. నిధుల కేటాయింపు సబబే. అయితే, ఆ నిధుల కేటాయింపులను ఐదేండ్ల తర్వాత కూడా కొనసాగించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. నిధుల కేటాయింపు చేస్తున్నప్పటికీ ఐఏఎంసీ పనితీరు సంతృప్తికరంగా లేదు. గత 4 సంవత్సరాలు ఐఏఎంసీ పని తీరు ఆశాజనకంగా లేదు. ఇందుకు కేసుల పరిష్కార లెక్కలే నిదర్శనం. గత జనవరి నాటికి 15 ఆర్బిట్రేషన్ కేసులను నిర్వహిస్తే అందులో 11, మీడియేషన్ కేసులు 57కిగాను 17 చొప్పున కొలిక్కి వచ్చాయి. దీనికితోడు ఐఏఎంసీ ట్రస్ట్ బోర్డు తమ ఆస్తులను విక్రయించేందుకు వీలుగా నిబంధన 6(డి) చేర్చడం తీవ్రమైన విషయం. ఇలాంటి నిబంధన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3.7 ఎకరాలను ఉచితంగా ఇవ్వడం చెల్లదు. ప్రభుత్వం నుంచి ప్రయివేటు సంస్థ అయిన ఐఏఎంసీ శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సాయం పొందకూడదు. ఐదేండ్ల తర్వాత ఆర్థిక సాయం కొనసాగించాలో లేదో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఆలోచన చేయాలి.. అని కోర్టు చెప్పింది. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది ఎస్.సత్యంరెడ్డి వాదిస్తూ, కోట్ల రూపాయల విలువైన 3.70 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఐఏఎంసీకి కేటాయించడం దారుణం. దీనివల్ల రాష్ట్రానికి తీరని నష్టం. ప్రయివేటు ట్రస్ట్‌కు నిబంధనలకు విరుద్ధంగా నిధులను కేటాయించడమేగాకుండా నిర్వహణకు నిధులు కేటాయించడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని న్యాయవాదులు వాదించారు. ఐఏఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదిస్తూ, ప్రజాప్రయోజనాల కోసమే ప్రభుత్వం భూమి/నిధులు ఇచ్చిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే.. కోర్టులపై కేసుల భారం తగ్గుతుందని, ఇందులో ప్రజాహితం ఉన్నందునే ప్రభుత్వం భూమి/నిధులు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుందన్నారు. కోర్టులపై కేసుల పెండెన్సీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పరిష్కార వివాదానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఐఏఎంసీ ట్రస్ట్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయశాఖ మంత్రితోపాటు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తులు ట్రస్టీలుగా ఉన్నారని గుర్తు చేశారు.

-మిగతా
3 లో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-మిగతా

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ


PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 346 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/-

## శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

- రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

న్యూఢిల్లీ ,--ప్రజా స్వేచ్ఛ
శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై'

-మిగతా 3 లో

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

## కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే
- పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- పిజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, --ప్రజా స్వేచ్ఛ
2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు.

-మిగతా 3 లో








## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

- ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
- జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

గద్వాల,--ప్రజా స్వేచ్ఛ
పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు

-మిగతా 3 లో

# అధ్యక్షుల ఎన్నిక కు మోగినా నగారా

## తెలుగు రాష్ట్రాలో బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

- నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్
- 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ
- జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ
తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా

-మిగతా 3 లో






## ఆర్టికల్ 370 అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం

- దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒకే రాజ్యంగం అవసరం
- ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుంది
- రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుంది
- జస్టిస్ బీఆర్ గవాయ్

న్యూఢిల్లీ ,-ప్రజా స్వేచ్ఛ
ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో రాజ్యాంగ ప్రవేశిక పార్క్ ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒకే రాజ్యంగం అవసరమన్నారు. దేశంలో ఒకే రాజ్యాంగం అమలయ్యేలా ఆర్టికల్ 370ని తొలగించాలని పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని

-మిగతా 3 లో



## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

### 13 మంది సైనికులు మృతి

న్యూఢిల్లీ ,--ప్రజా స్వేచ్ఛ
పొరుగు దేశం పాకిస్థాన్ లో సైనిక కాన్వాయ్ లక్ష్యంగా ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 13 మంది సైనికులు మరణించినట్లు ప్రముఖ వార్తా సంస్థ ఏఎఫ్‌పీ వెల్లడించింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఆత్మాహుతి బాంబు దాడి జరిగినట్లు పేర్కొంది.'ఒక ఆత్మాహుతి బాంబు పేలుడు పదార్థాలు నిండిన వాహనం సైనిక కాన్వాయ్‌పైకి దసుకెళ్లింది. ఈ పేలుడులో 13 మంది పాక్ సైనికులు మరణించారు. 10 మంది సిబ్బంది, 19 మంది పౌరులు గాయపడ్డారు'

-మిగతా 3 లో



## జాబ్ క్యాలెండర్ ఎందుకు చేయడం లేదు

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీల ను వెంటనే నెరవేర్చాలి
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బీఆర్ఎస్ మద్దతు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు

హైదరాబాద్--ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల

-మిగతా 3 లో



## తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

- ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు
- హెచ్చరించిన ఐఎండీ.

హైదరాబాద్, --ప్రజా స్వేచ్ఛ
తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి,

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

### వందలాది మందికి తీవ్ర గాయాలు
### వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స

భువనేశ్వర్, -ప్రజా స్వేచ్ఛ
ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స

-మిగతా 3 లో



## దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ

### పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణం



హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ
సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి

-మిగతా 3 లో

# టూవీలర్ కొన్నపుడే రెండు హెల్మెట్లు తప్పనిసరి..

## కేంద్రం కీలక ఆదేశాలు జారీ..!



**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
ద్విచక్ర వాహన తయారీదారులకు కేంద్రం కీలక సూచన చేసింది. వాహనం కొనుగోలు సమయంలో రెండు హెల్మెట్ లను అందించడం తప్పనిసరి చేసింది. ఈ కొత్తనియమాన్ని అమల్లోకి తీసుకురావడానికి రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖ కేంద్ర మెటారు వాహనాల నిబంధనలు 1989కి ముఖ్య సరవరణలను ప్రతిపాదిస్తూ ముసాయిదా విడుదల చేసింది. జూన్ 23, 2025న ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం.. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన మూడో నెల నుంచి ద్విచక్ర వాహన తయారీదారులు, కొనుగోలు దారులకు రెండు హెల్మెట్‌లను అందించాలి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సూచించిన స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారు చేసిన హెల్మెట్లనే కొనుగోలుదారులకు అందించాల్సి ఉంటుంది.

# 'రా'నూతన చీఫ్ పరాగ్ జైన్






**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
'రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్' చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు కొనసాగనున్నారు. కాగా, పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్మూ కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో 13 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్ -ప్రజా స్వేచ్ఛ**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా లో 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 8 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.23 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని అధికారులు తెలిపారు.కగార్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఎన్‌కౌంటర్‌లలో కీలక నేతలు మరణించారు. ఈ నేపథ్యంలో కొందరు మావోయిస్టులు అజ్ఞాతం వీడుతున్నారు. పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# మేం హిందీకి వ్యతిరేకం కాదు: శరద్ పవార్

**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
మహారాష్ట్ర ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, కానీ 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు. భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేము. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది అని అన్నారు. మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి.

# ఆ ప్రదేశాలను వెంటనే ఖాళీ చేయాలి..

## -మళ్లీ తిరిగి రావొద్దు..! ఐడీఎఫ్ వార్నింగ్..!



**వాషింగ్టన్-ప్రజా స్వేచ్ఛ**
ఇజ్రాయెల్ రక్షణ దళాలు సెంట్రల్ గాజాలోని పౌరులను వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరించాయని ఐడీఎఫ్ అరబిక్ భాషా ప్రతినిధి అవిచాయ్ అడ్రేయ్ పేర్కొన్నారు. గాజా స్ట్రిప్‌లోని నుసేరాత్, అల్-జహ్రా, అల్-ముఘ్రాకా ప్రాంతాల వాసులక ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. దాంతో పాటు ఉత్తర తీర ప్రాంతాల (అల్ నుజా, అల్ బాడి, అల్ బుస్మా, అల్ జహ్రా, అల్ బుస్తానిమ్, బదర్, అబు హురైరా, అల్ రుడా, అల్స ఫా) ప్రాంతాలకు సైతం ఈ హెచ్చరికలు వర్తిస్తాయన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను అంతం చేయడానికి సైన్యం పూర్తిస్థాయి ఆపరేషన్ నిర్వహిస్తోందని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది.మిస్సైల్ ప్రయోగించే అవకాశం ఉందని.. ఉగ్రవాదులు ఉపయోగిస్తున్న అన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుంటామని ప్రకటనలో పేర్కొంది. పౌరులు వెంటనే ఆయా ప్రాంతాలను ఖాళీ చేయాలని ఐడీఎఫ్ ప్రకటనలో పేర్కొంది. భద్రత కోసం, వెంటనే అల్ మవాసి ప్రాంతం వైపు దక్షిణం దిశగా వెళ్లాలని.. తిరిగి ఆయా ప్రాంతాల వైపు మళ్లీ తిరిగి రావొద్దని హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 58 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాది మంది ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారు.

# విమాన ప్రమాదం దర్యాప్తు చేస్తున్న ఏఏఐబీ చీఫ్‌కు ఎక్స్ కేటగిరి భద్రత..!



**అహ్మదాబాద్-ప్రజా స్వేచ్ఛ**
ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో చీఫ్ జీవీజీ యుగంధర్‌కు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ భద్రత కల్పించారు. జూన్ 16 నుంచి అమలులోకి వచ్చేలా అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న యుగంధర్‌కు ఎక్స్ కేటగిరి భద్రత కల్పించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఎయిర్ ఇండియా ప్రమాదంపై ఏఏఐబీ దర్యాప్తు చేస్తున్న సమయంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. జూన్ 12న లండన్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ క్యాంపస్‌పై కుప్పకూలింది. ఈ ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 242 మందిలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. సంఘటనా స్థలం నుంచి బ్లాక్ బాక్స్‌ను సేకరించారు. అందులోని డేటాను విజయవంతంగా ఏఏఐబీ ల్యాబ్‌లో డౌన్‌లోడ్ చేసినట్లు పౌర విమానయాన మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి.

# ట్రంప్‌కు ఇరాన్ మాస్ వార్నింగ్



**ఇరాన్-ప్రజా స్వేచ్ఛ**
ఇరాన్ అధ్యక్షునిపై ట్రంప్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆదేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాస్ వార్నింగ్ ఇచ్చారు.'ట్రంప్ నిజంగా మాతో అణు ఒప్పందాన్ని కోరుకుంటుంటే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని మర్యాదగా సంబోధించాలి. ఖమేనీ పట్ల అగౌరవకరమైన, ఆమోదయోగ్యం కాని స్వరాన్ని పక్కన పెట్టాలి' అని వ్యాఖ్యానించారు. ఇక ఇదే సందర్భంగా ఇజ్రాయెల్‌పై కూడా అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దాడులతో అతలాకుతలమైన ఇజ్రాయెల్ ప్రభుత్వానికి అమెరికా వద్దకు పరిగెత్తడం తప్ప వేరే మార్గం లేదంటూ వ్యాఖ్యానించారు. బెదిరింపులు, దాడులకు భయపడమని ప్రపంచానికి చాటి చెప్పిన శక్తివంతమైన ఇరానియన్ ప్రజలు ఎవరి దగ్గరి నుంచి సానుభూతి, ప్రాణ భిక్ష కోరుకోరని పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రాణాలను తానే కాపాడానని, అయినా అతడు కృతజ్ఞత లేనివాడంటూ ట్రంప్ వ్యాఖ్యనించారు. అంతేకాకుండా ఆయనను చంపే ఉద్దేశ్యం ఇప్పుడు లేదని, కొన్ని రోజులకు వాయిదా వేశామని అధిక ప్రసంగాలు చేశారు. ఇజ్రాయిల్ కూడా శుక్రవారం అనుచిత వ్యాఖ్యలు చేసింది. యుద్ధం సమయంలో ఇరాన్ అధ్యక్షుని హతం చేయాలని ప్లాన్ వేశామని, కానీ ఖమేని ఆచూకీ తమకు లభించలేదని పేర్కొంది.

# నా కుమారుడి వీర్యాన్ని నాశనం చేయొద్దు..

## -బాంబే హైకోర్టులో మహిళ పిటిషన్



**బాంబే-ప్రజా స్వేచ్ఛ**
చనిపోయిన తన కుమారుడి వీర్యాన్ని నాశనం చేయవద్దని, తమకు అప్పగించాలని మహారాష్ట్ర రాజధాని ముంబై కి చెందిన ఓ తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. పెళ్లి కాకుండానే తన కుమారుడు క్యాన్సర్‌తో మృతిచెందాడని, కుటుంబ వారసత్వాన్ని నిలుపుకునేందుకు అతడి వీర్యాన్ని తమకు అప్పగించేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. తమను సంప్రదించకుండానే తన కుమారుడు మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయమని సంతాన సాఫల్య కేంద్రం (ఐవీఎఫ్) లోని సమ్మతి పత్రాలపై సంతకం చేశారని ఆమె కోర్టుకు చెప్పారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన జస్టిస్ మనీష్ పటేల్ ఏకసభ్య ధర్మాసనం తుది తీర్పు వెలువరించే వరకు వీర్యాన్ని కాపాడాలని సంతాన సాఫల్య కేంద్రానికి ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణను జూలై 30వ తేదీకి వాయిదా వేసింది. తమ ఏకైక కుమారుడు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడటంతో వంశాభివృద్ధి కోసం అతడి వీర్యాన్ని ఐవీఎఫ్ సెంటర్‌లో భద్రపర్చారు. అయితే తన మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయవచ్చునని ఐవీఎఫ్ కేంద్రానికి ఇచ్చిన సమ్మతి పత్రంలో అతడు సంతకం చేశాడు. ఈ క్రమంలో కుమారుడి అతడి వీర్యాన్ని గుజరాత్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌కు తరలించాలని తల్లి ముంబైలోని సంతాన సాఫల్య కేంద్రాన్ని కోరింది. దాంతో ఆమె కుమారుడు తన వీర్యాన్ని మరణానంతరం నాశనం చేయవచ్చని సమ్మతి పత్రంపై సంతకం చేసిన విషయాన్ని వారు తెలిపారు. దాంతో ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

# ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం.

## -అవన్నీ ఫేక్ వార్తలంటూ కొట్టిపారేసిన ట్రంప్



**వాషింగ్టన్-ప్రజా స్వేచ్ఛ**
ఇరాన్ పౌర అణు కార్యక్రమానికి మద్దతుగా అమెరికా సుమారు 30 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధమైందంటూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోన్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ట్రంప్ యంత్రాంగం ఓ ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ వార్తలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం వార్తలను తోసిపుచ్చారు. అవన్నీ ఫేక్ వార్తలంటూ కొట్టిపారేశారు. ఇదంతా 'ఫేక్ మీడియా' సృష్టిస్తోన్న కల్పిత కథనాలంటూ మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు.అమెరికా-ఇరాన్ మధ్య అణు చర్చలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో ఇరాన్‌పై అమెరికా తీవ్ర దాడులు చేసింది. మూడు అణుస్థావరాలపై బంకర్ బస్టర్ బాంబులను వేసింది. ఈ దాడితో అమెరికాతో అణు చర్చలకు ఇరాన్ సుముఖత వ్యక్తం చేయడంలేదు. దీంతో రంగంలోకి దిగిన అగ్రరాజ్యం.. అణుచర్చలకు ఒప్పించే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే ఇరాన్‌కు భారీ సాయాన్ని చేసేందుకు సిద్ధమైందంటూ సీఎన్ఎన్ నివేదించింది. పౌర అవసరాల కోసం అణు విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం చేసేందుకు ముందుకొచ్చినట్లు పేర్కొంది. ఈ వార్తలపై ట్రంప్ తాజాగా స్పష్టతనిచ్చారు.

## శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

(మొదటి తరువాయి)

నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ -విస్నీవ్స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

## అధ్యక్షుల ఎన్నిక కు మోగినా నగారా

(మొదటి తరువాయి)

సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల పక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులగా ఉన్నారు.

## ఆర్టికల్ 370 అంబేద్కర్
## రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం

(మొదటి తరువాయి)

తాము ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.దేశంలోని ఒక రాష్ట్రంలో ప్రత్యేక రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతానికి అనుగుణంగా లేదని.. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఊహించారని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగమనే ఆలోచనను ఆయన ఎప్పుడూ ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని సవాల్ చేసిన సమయంలో.. కేసు విచారణకు వచ్చినప్పుడు అది తమ ముందుకు వచ్చిందని.. విచారణ సమయంలో ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుందని తెలిపారు. మనం దేశాన్ని ఐక్యంగా ఉంచాలనుకుంటే మనకు ఒకే రాజ్యాంగం అవసరమని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలను తాను గుర్తు చేసుకున్నానన్నారు. రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుందని, యుద్ధ సమయాల్లో దేశం ఐక్యంగా ఉండకపోవచ్చని డాక్టర్ అంబేద్కర్‌ను విమర్శించారని గుర్తు చేశారు. రాజ్యాంగం అన్ని సవాళ్లకు అనుగుణంగా ఉంటుందని, దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందని ఆయన ప్రతిస్పందించారని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ 'మన 75 సంవత్సరాల ప్రయాణంలో చుట్టూ ఉన్న పొరుగుదేశాల్లో పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నాం. భారతదేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా దేశం ఐక్యంగానే ఉంది. ఇది రాజ్యాంగం వల్లనే సాధ్యమైంది' అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్రసింగ్ ఫడ్నవీస్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

(మొదటి తరువాయి)

అని పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లా ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఈ దాడికి ఇప్పటి వరకూ ఏ గ్రూపూ బాధ్యత వహించలేదు. అయితే, ఇటీవలే ఈ ప్రాంతంలో తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ సైనికులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతోంది.

## తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

(మొదటి తరువాయి)

ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడుతాయని పేర్కొంది.సోమవారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లితో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి.

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

(మొదటి తరువాయి)

పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

(మొదటి తరువాయి)

సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెటటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెటటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ఎందుకు చేయడం లేదు

(మొదటి తరువాయి)

ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

### దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ

(మొదటి తరువాయి)

దేశాన్ని భారీ సంక్షోభం నుండి గట్టెక్కించిన మహా మేధావి పీవీ నరసింహారావు అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని గుర్తు చేశారు.గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించింది. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టింది. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపింది. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించింది.

### పూరి రథయాత్రలో తొక్కిసలాట

(మొదటి తరువాయి)

పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# సంపాదకీయం

## బనకచర్ల...మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి.


# మోడీ ఏమిచ్చారు?

**- మూసీకి ఎందుకు నిధులివ్వలేదోద కిషన్‌రెడ్డి చెప్పాలి**
**- నగరానికి వస్తున్న అమిత్ షాను కలుస్తాం**
**- సిటీకి అవతల డీజిల్ బస్సులు.. లోపల 3వేల ఎలక్ట్రిక్ బస్సులు**
**- 2029లో నాలుగు నియోజకవర్గాలుగా శేరిలింగంపల్లి గచ్చిబౌలిలో పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**
**- న్యూయార్క్, సింగపూర్‌తోనే హైదరాబాద్ పోటీ**



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
గుజరాత్‌కు సబర్మతి, ఢిల్లీకి యమున, ఉత్తరప్రదేశ్‌కు గంగాను ఇచ్చిన ప్రధాని మోడీ హైదరాబాద్‌కు ఏమిచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు కేంద్రం ఎందుకు నిధులివ్వడం లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, ముంబయితో పోటీ కాదని న్యూయర్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ అని తెలిపారు. డిసెంబర్ 9లోపు తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామని ప్రకటించారు. రాజకీయ ముసుగులో ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునే వారిని క్షమించబోమన్నారు. మూడు లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలని అనుకున్నామనీ, వంద రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయని తెలిపారు. స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.182.72 కోట్లతో రంగారెడ్డి జిల్లా కొండాపూర్ నుంచి ఔటర్ రింగు రోడ్డు వరకు 1.2 కిలోమీటర్ల పొడవు, 24మీటర్ల వెడల్పుతో నిర్మించిన ఆరు లైన్ల ఫ్లైఓవర్‌ను (పీజేఆర్ ఫ్లైఓవర్) శనివారం సీఎం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వందేండ్ల నగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రోడ్ల వెడల్పు, అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించబోతున్నామని తెలిపారు. డీజిల్ బస్సులతో హైదరాబాద్‌లో కాలుష్యం పెరుగుతోందనీ, వాటిని జిల్లాలకు తరలించామన్నారు. నగరంలోకి 3వేల ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తున్నట్టు చెప్పారు. ఆటోల కొనుగోలు పైనా నిషేధాన్ని తొలగించి ఎలక్ట్రికల్, సీఎన్‌జీ ఆటోలకు అనుమతి ఇస్తున్నామన్నారు. పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్‌లా ఉండేదని చెప్పారు. పీజేఆర్ పోరాటంతోనే నగరానికి కృష్ణాజలాలు వచ్చాయని అన్నారు. హైటెక్ సిటీ మహారాష్ట్రకు తరలిపోకుండా పీజేఆర్ పోరాడినట్టు గుర్తు చేశారు. తెలంగాణలో 65శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందన్నారు. నగర అభివృద్ధికి కొందరు అవాంతరాలు, అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు ప్రకటించారు. గచ్చిబౌలి భూముల్లో ఐటీ కంపెనీలు తీసుకొచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పించాలని ప్రయత్నిస్తే.. అభివృద్ధి నిరోధకులు అడ్డుకున్నారని ఆరోపించారు. గచ్చిబౌలి భూములపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నగరంలో నాలాల కబ్జాల కారణంగా వర్షపు నీరు రోడ్లపైకి వస్తోందన్నారు. హైడ్రాతో ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించిందని గుర్తు చేశారు. హీరో నాగార్జున స్వయంగా ఎన్ కన్వెన్షన్‌కు చెందిన రెండెకరాలు ప్రభుత్వానికి అప్పగించి సహకరించారన్నారు.

# పారిశ్రామికవేత్తలెవరూ వెనక్కి వెళ్లొద్దు

**- రైతులతో మాట్లాడి భూములిచ్చేందుకు ఒప్పించాలి ; డేటా సెంటర్లకు కావాల్సిన స్థలాలు గుర్తించండి**
**- ఫ్యూచర్ సిటీ భూ సేకరణ వేగవంతం చేయండి : పరిశ్రమల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ
ఫ్యూచర్ సిటీ భూ సేకరణను తక్షణమే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదే శించారు. శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో పరిశ్రమల శాఖపై మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సమీక్షించారు. ఫ్యూచర్ సిటీ భూ సేకరణ, పెట్టుబడులు తదితర అంశాల పురోగతిపై ఈ సందర్భంగా సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనీ, వాటికి కావాల్సిన స్థలాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమ్జ్‌లో మిగిలి ఉన్న భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత రైతులతో మాట్లాడి భూములు ఇచ్చేందుకు ఒప్పించాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ ఏర్పాటు చేయాలనీ, అందుకు గాను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఆర్కిటెక్చర్లను నియమించుకోవాలని ఆదేశించారు. అందులో క్రికెట్, ఫుట్‌బాల్, గోల్ఫ్ వంటి అన్ని క్రీడలు ఉండేలా ప్లాన్ చేయాలన్నారు.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఈ మెగా ప్రాజెక్ట్‌పై మంత్రి వర్గ ఉపసంఘం ప్రతీ 15 రోజులకోసారి సమావేశం నిర్వహించి పనుల పురోగతిపై చర్చించాలని సూచించారు. 2024లో 70 గ్లోబల్ కెపబులిటీ సెంటర్లు వచ్చాయనీ, ఈ ఏడాది ఇప్పటికే 25 సెంటర్లు వచ్చాయని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. అదే స్ఫూర్తితో మరిన్ని సెంటర్లు వచ్చేలా కృషి చేయాలని సీఎం వారికి సూచించారు. పరిశ్రమల శాఖపై అధికారులు వంద రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకొని చిత్త శుద్ధితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజరు కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండ్రస్టీస్ నిఖిల్ చక్రవర్తి, టీజీఐసీసీ వైస్ చైర్మెన్ శశాంక ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ మరణంపై సమగ్ర విచారణ జరపాలి

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
ప్రముఖ టీవీ యాంకర్, అభ్యుదయవాది, రచయిత్రి, మహిళా జర్నలిస్టు స్వేచ్ఛ మరణం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆమె మరణవార్త తెలియగానే శనివారం హైదరాబాద్‌లోని ఆమె నివాసం వద్ద జాన్‌వెస్లీతోపాటు ఆపార్టీ రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు, జె బాబురావు, నాయకులు కోట రమేష్‌లతో కూడిన ప్రతినిధి బృందం



ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఆమె అనుమానాస్పదంగా మరణించినట్టు తెలుస్తున్నదనీ, కుటుంబ సమస్యలు కూడా ఉన్నట్టున్నా యని అన్నారు. అనేక ఉద్యమాల్లో పాల్గొన్న స్వేచ్ఛ పిరికితనంతో ఆత్మహత్య చేసుకునే అవకాశం లేనట్టు కనిపిస్తున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆమె మరణం పట్ల అనేక ఆరోపణలు వస్తున్నాయని వివరించారు. స్వేచ్ఛ మరణంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# ఇబ్రహీంపట్నం సందర్శించిన జిల్లా న్యాయమూర్తి శ్రీ కర్ణ కుమార్

ప్రజా స్వేచ్ఛ...
రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు శ్రీ కర్ణ కుమార్ గారు ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం కోర్టు కాంప్లెక్స్ ను సందర్శించడం జరిగింది . ఇబ్రహీంపట్నం కోర్టు కాంప్లెక్స్ లో కొనసాగుతున్న 15 అదనపు జిల్లా న్యాయస్థానాన్న,రెండు సీనియర్ న్యాయస్థానాలను, రెండు జూనియర్ న్యాయస్థానాలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటు, అవసరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే ఇబ్రహీంపట్నం న్యాయస్థానాల సముదాయా స్థలాన్ని సందర్శించడం జరిగింది కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జిగారు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కాపాడాలని చెప్పారు, అదేవిధంగా వారు స్టేషన్ ఇబ్రహీంపట్నం వారు అడిగిన అవసరాలు క్యాంటీన్, కోర్టు బిల్డింగ్స్ అదేవిధంగా ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు తదితర అవసరాలను వారి ముందు ఉంచితే వాటికి సానుకూలంగా స్పందించి హైకోర్టుకు నేను ప్రపోజల్ పంపించి త్వరగా నిర్మాణం ఏర్పాటు చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారు శ్రీమతి శంకర్ శ్రీదేవి గారు, గారు అదనపు సీనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్



గారు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ యశ్వంత్ సింగ్ గారు అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేశం గారు, ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్ కుమార్ గారు, ఉపాధ్యక్షులు ఎలమోని భాస్కర్ గారు, సహాయ కార్యదర్శి కసర ముని కృష్ణ గారు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లేష్, రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులైన శ్రీనివాస్ రెడ్డి, అంజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆకుల రమేష్, గణేష్ కుమార్, నారాయణరెడ్డి, ధనుంజయ్, శ్రీశైలం, శివ పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి గారిని బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## "ఆపరేషన్ సింధు" ద్వారా 4,400 మందికి పైగా భారతీయులను రక్షించిన విదేశాంగ శాఖ..



బషీర్ బాగ్, ప్రజా స్వేచ్ఛ...
ఇజ్రాయెల్–ఇరాన్ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పశ్చిమ ఆసియాలో చిక్కుకుపోయిన భారతీయులను రక్షించేందుకు భారత ప్రభుత్వం జూన్ 18న "ఆపరేషన్ సింధు" అనే భారీ రక్షణ చర్యను ప్రారంభించింది. జూన్ 28 నాటికి, మొత్తం 4,415 మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రకటించింది. ఈ పెద్ద ఎత్తున తరలింపు చర్యల్లో భాగంగా 19ప్రత్యేక విమానాలు, వాటిలో భారత వైమానిక దళానికి చెందిన మూడు సి–17 విమానాలు కూడా ఉపయోగించబడ్డాయనీ పేర్కొంది. ప్రాదేశిక సౌహార్దతను చాటుతూ, భారత్ సౌమ్యత్వంగా పొరుగు దేశాల పౌరులను కూడా సహాయకంగా తరలించిందనీ వెల్లడించింది. ఇరాన్ నుండి తరలించబడిన వారిలో 14 మంది ఓసిఐ కార్డ్ హోల్డర్లు, 9 మంది నేపాలి పౌరులు, 4 మంది శ్రీలంక పౌరులు, ఒక భారతీయునితో వివాహమైన ఇరానీయురాలు ఉన్నారనీ పేర్కొంది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈ ఏ) ప్రకారం, టెహ్రాన్, యెరెవన్ (అర్మేనియా), అష్గబాత్ (తుర్కమెనిస్తాన్) లోని భారత దౌత్యపరిషత్లు సమన్వయంతో ఈ రక్షణ చర్యను సమర్థవంతంగా అమలు చేశాయనీ పేర్కొంది . ముఖ్యంగా ఇరాన్ నుండి తరలింపు మష్హద్ మార్గంగా ఎక్కువగా జరిగింది. జూన్ 18 నుంచి 26 వరకు, 15 రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు, కార్మికులు, వృత్తిపరులు రక్షించినట్లు వెల్లడించింది.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ వెంట్రుక కూడా పీకరని ఖండించిన మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి




గోదావరిఖని న్యూస్, ప్రజా స్వేచ్ఛ...
రామగుండానికి శ్రీరామరక్ష రామగుండం ఎమ్మెల్యే మక్కన సింగ్ అని తెలియజేశారు రామగుండంలో 900 కోట్ల రూపాయలను తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు అభివృద్ధిలకు భాగంగా చౌరస్తాలో ఇరువైపులా రూములు కట్టిస్తున్నారు ఈ అభివృద్ధి కనబడడం లేదా టిఆర్ఎస్ నాయకులను కడిగిపారేసిన మహంకాళి స్వామి రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్ హయాంలో ఒక్క రూమ్ కూడా కట్టలేదు అని ఇప్పుడు మా రామగుండం ఎమ్మెల్యే మక్కన సింగ్ చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఖండించినారు ఈ ప్రాంతంలో మేము ఎవరిని పర్మినెంట్గా రూమ్స్ వేసుకోమని చెప్పలేదని తెలియజేసినారు అభివృద్ధిలో భాగంగా ఒకటి రెండు రూములు కూలగొడితే దాన్ని రాద్ధాంతం చేస్తున్నారుటిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నాయకులు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మెడికల్ కళాశాలలో ఇక్కడ ఉన్న నాయకులకు సంబంధం లేకుండా ఎంతో మంది కార్యకర్తలకు ఉద్యోగాలు పెట్టించిన ఘనత మక్కన్ సింగ్ ఉందని తెలియజేశారు కేవలం పద్దెనిమిది నెలల తొమ్మిదవ కోట్ల రూపాయలు తీసుకువచ్చిన కోట్ల సింగరేణి నుండి నిధులు110 కోట్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న మక్కాన్సింగ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు టిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి వచ్చిన మా రామగుండం ఎమ్మెల్యే మక్కన సింగ్ వెంట్రుక కూడా పీకలేరని తెలియజేసిన మహంకాళి స్వామి మాజీ ఫ్లోర్ లీడర్

## ఈ నెల 30న యాదవుల ఆత్మగౌరవసభ

**హాజరు కావాలని పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ...
యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డి రాజారాం యాదవ్ అధ్యక్షతన ఈ నెల 30న ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న యాదవుల ఆత్మగౌరవ సభ కు రాష్ట్రవ్యాప్తంగా యాదవ కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ప్రధానంగా యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి యాదవుల జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి యాదవ కార్పొరేషన్ కు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలి స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో చారీ చేయాలనే డిమాండ్లను సాధించు కోవాలంటే మనమందరం కలిసికట్టుగా పోరాడాలని ఇందుకు అందరూ ఇంద్ర పార్కు ధర్నా చౌక్ లో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## యాచారం మండల నూతనఎంపీడీవో రాధా రాణి కి కాంగ్రెస్ నాయకులుఘనంగా సన్మానం



యాచారం, ప్రజా స్వేచ్ఛ...
యాచారం మండల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రాధా రాణి కిఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో యాచారం మండల అధ్యక్షుడు మస్కు నరసింహ గులాం అక్బర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీసీ సెల్ అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్ పాండురంగారెడ్డి కిసాన్ సెల్అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ ఈశ్వర్ మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ మేడిపల్లి బోడ కృష్ణ మాల్ గ్రామ ఉపాధ్యక్షులు అండె కర్ రవి వెంకటేష్ తక్కల్లపల్లి గ్రామ అధ్యక్షుడు కంబాలపల్లి సాయిలు యాచారం మండల ఎంపీడీవో రాధా రాణి కి ఘనంగా శాలువతో సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

## కార్మిక హక్కులను బిజెపి సర్కార్ హరిస్తున్నది

**-టీ యూ సీ ఐ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకన్న.**
**-విప్లవోద్యమ నేత డీ.వీ. కృష్ణ వర్ధంతి సభ.**



కల్లూరు , ప్రజా స్వేచ్ఛ...
దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తోందని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీ యూ సీ ఐ ) జిల్లా అధ్యక్షులు ఎ. వెంకట రెడ్డి అన్నారు. విప్లవోద్యమ నేత, కార్మిక నాయకుడు డీ.వీ కృష్ణ మూడో వర్ధంతి సభ శనివారం కల్లూరు లో హమాలీ యూనియన్ అధ్యక్షుడు బి.సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎ.వెంకటరెడ్డి మాట్లాడుతూ అమరుడు డీ.వీ. కృష్ణ భారతదేశంలో విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలోని ఆచరణకు సాధ్యం కాని విషయాలనూ, రాజకీయ, సైద్ధాంతిక లోపాలనూ ఎత్తిచూపుతూ సరైన విప్లవ పంథాను రూపొందించడానికి విశేష కృషి జరిపారని కొనియాడారు. అనేక పోరాటాల ద్వారా కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల ను తీసుకొస్తుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ వనరులను బహుళ జాతి కంపెనీలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై మధ్య భారతంలో మారణ హోమం జరుపుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాస రావు, మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ లాల్ మియా, టి యు సి ఐ సభ్యులు, హమాలీ యూనియన్ నాయకులు పరిగడుపు పిచ్చయ్య, కాకాటి ముత్తయ్య, లచ్చీరామ్, మాధవరావు, సురేష్, ఆనంద్, పున్నయ్య, ప్రభు,లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఫంక్షన్ హాల్ లో జులై 1న కార్మికుల జనరల్ బాడీ సమావేశం



మిర్యాలగూడ , ప్రజా స్వేచ్ఛ...
జులై 9న జరిగే దేశ యొక్క సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలనీ కోరుతూ జులై 1న మిర్యాలగూడలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో కార్మికుల, యూనియన్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ నియోజవర్గంలోని దామచర్ల అడవిల పల్లి మిర్యాలగూడ రూరల్ మిర్యాలగూడ పట్టణం వేములపల్లి మాడుగులపల్లి మండలాలకు సంబంధించిన అన్ని రంగాలు యూనియన్ లో పనిచేస్తున్న సంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ రెడ్డి హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ముల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు ముత్యాల లక్ష్మీనారాయణ, మాలి చిన రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాల్లో ఆనందం

**-ఇందిరమ్మ ఇల్లు రాకతో సంతోషం.**
**-ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణపు ముగ్గులు.**
**-పాల్గొన్న ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి.**



కల్లూరు, ప్రజా స్వేచ్ఛ...
ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని రామానగర్ కాలనీ కి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు కొందరు ఇందిరమ్మ ఇంటి కొరకు ముగ్గులు పోయగా ప్రత్యేక ఆహ్వానం మేరకు కల్లూరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజా ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న ఇంటి కోసం నిరీక్షించిన నిరీక్షణలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తొలగిపోయాయి అని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. పేదల ముఖంలో ఆనందం వికసిస్తుంది, ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారి ఆనందం పట్టరానిది అని స్థానిక ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అంటూ జయ జయ ధ్వానాలతో వారికి స్వాగతం పలికారు. మున్సిపల్ కార్యాలయం ఆఫీసర్ నంది శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు ముగ్గులు పోయిస్తూ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో వారు కూడా ఒక భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో రామా నగర్ కాలనీ వాసులు కుంచాల వీరయ్య, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# గిగ్ వర్కర్ల కోసం త్వరలో చట్టం

-మంత్రి వివేక్





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**తెలంగాణ : ప్రజా స్వేచ్ఛ**

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం త్వరలోనే ఓ చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి వివేక్ వెల్లడించారు. దీనికి సంబంధించి ముసాయిదా ఇప్పటికే సిద్ధమైందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 4.5 లక్షల మంది గిగ్ వర్కర్లు ఉన్నారని, వీరంతా జొమాటో, స్విగ్గీ, బ్లింకిట్ వంటి సంస్థల్లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల నమోదు, సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



**మందమరి , ప్రజా స్వేచ్ఛ...**

మందమర్రి పట్టణంలోని ఏ ఐ టి యు సి కార్యాలయంలో శనివారం నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా పట్టణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కారము చేయాలని మందమర్రి మున్సిపల్ కు తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలన వ్యవస్థను మెరుగుపరచాలని. అదే విదంగా మందమర్రి రైల్వేస్టేషన్లో పాత పద్ధతిలో అన్ని ట్రైన్లను ఆపాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాథుని సుదర్శనం. జిల్లా కౌన్సిల్ సభ్యులు శైలేంద్ర సత్యనారాయణ. పట్టణ కార్యదర్శి కామర దుర్గా రాజు, బండారి రాజేశం, ఆంటోనీ దినేష్, జెట్టి మల్లయ్య, ఎండి.రసూల్, పి..జనార్దన్, పెద్దపల్లి బాలన య్య, ఎలిగేటి వజ్ర , పిట్టల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించాలి

మండల విద్యాధికారి ప్రభాకర్

**గోపాల్ పేట్, ప్రజా స్వేచ్ఛ...**



విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించాలని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పోలికే పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి విద్యా రంగంలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి బాధ్యతలు చేపట్టి మొదటిసారి పాఠశాలకు సందర్శించిన ఎంఈఓ కు పాఠశాలలో నెలకొన్న సమస్యలు విద్యార్థులు చదువుకోడానికి తరగతి తక్కువగా ఉన్నాయని నాలుగు గదులు, పాఠశాల కాంపౌండ్, మరియు ఇద్దరు టీచర్స్ ను నియమించాలని ప్రధానోపాధ్యాయులు ఈశ్వర చారి ఎంఈఓ కు వివరించారు. అనంతరం ఎంఈఓ ప్రభాకర్ ను పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, నాగేంద్రం, కవిత, తేజేశ్వర్ గౌడ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి





**-పాఠశాలల్లో విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**-ఎం.ఈ.ఓ లు ఖచ్చితంగా ప్రతి నెల పాఠశాలలను సందర్శించాలి**

**-ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**

**-మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**-వయోజన విద్యపై ఫోకస్ పెట్టి అక్షరాస్యత ను పెంచాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ...**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని ఎన్.ఐ.సి వి.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మండలాల వారిగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాటశాలల్లో చేరిన విద్యార్దుల సంఖ్యను, నివేదికలను పరిశీలిస్తూ.. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి విద్యార్థి యొక్క చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేకమైన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థులకు చదువు నేర్పించాలని అన్నారు. ఎందులోనైతే విద్యార్థులు వెనుకబడి ఉంటారో అట్టి అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు వారి వారి సబ్జెక్టులకు సంబంధించిన హొంవర్క్ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి తగిన సూచనలు చేయాలన్నారు. మండలాలలో ప్రతి ఎంఈఓ ప్రతిరోజు కనీసం ఒక పాఠశాలను సందర్శించవలెనని, సందర్శనలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు మరియు చదవడం మరియు రాయడం తప్పనిసరిగా పరీక్షించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వాలని, టైం టేబుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేయాలని, పూర్తి చేసిన సిలబస్ లోని పాఠాలపై విద్యార్థుల సామర్థ్యాన్ని ఒకటికి రెండు సార్లు పరీక్షించాలని అన్నారు. వరుసగా గైరహాజరవుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు పాఠశాలలకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకొనవలెను. విద్యార్థులందరూ 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకొనవలెనన్నారు. సక్రమంగా హాజరు కాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో, విద్యార్థులకు అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల కల్పన, పరిసరాల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం వేడిగా, పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన కిచెన్ షెడ్ లలో వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. జిల్లాలో వయోజన విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామీణాభివృద్ధి శాఖ వారి సమన్వయంతో అక్షరాస్యత పెంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచాలని అందుకు జిల్లా విద్యాశాఖ సమన్వయం తో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి. డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మధార్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డి.సి.జి.ఓ శ్రీరాములు, కె.జి.బి.వి ప్రత్యేక అధికారి విజయ నిర్మల, మండలాల ఎం.ఈ.ఓ లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో బలపడుతున్న జనసేన పార్టీ

**మెట్టుపల్లి , ప్రజా స్వేచ్ఛ...**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు మరియు రాష్ట్ర అధిష్టానం ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం లోని మెట్టుపల్లి మండలం మల్లాపూర్ మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ చేయడం జరిగింది ఇందులో భాగంగా వోద్నాల రామారావు జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలో క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్నవారికి పార్టీ ఐడి కార్డ్ మరియు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి సందేశ పత్రాన్ని ఇవ్వడం జరిగింది పార్టీ ఆహ్వానం ఎవేరకు వచ్చే క్రియాశీల



సభ్యత్వంలో చాలా పెద్ద మొత్తంలో కుల మతాలకు అతీతంగా యువతి యువకులు జనసైనికులు మరియు జనసేన వీర మహిళలు అందరూ క్రియాశీలక సభ్యత్వాలు చేసుకోవాలని కోరుతూ



తీర్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అబ్బోరి ఆనంద్ గౌడ్ రంజిత్ శశి అనిల్ సురేష్ అభినవ్ సాయి కృష్ణ కాశన్న ప్రభాకర్ రాజ్ కుమార్ రమేష్ సంజయ్ వసంత్ రెడ్డి మరియు జనసైనికులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలను సేవించి మీ విలువైన జీవితాలను నాశనం చేసుకోకండి

**-మాదక ద్రవ్యాలు సేవించినఅమ్మిన కఠిన చర్యలు తప్పవు**

**-మాదక ద్రవ్యాలు అమ్మేవారిపై ఉక్కు పాదం మోపండి పోలీసులకు ఆదేశాలు జారీ**

**-లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోండి**

**-న్యాయాన్ని కోరుకునే కక్షిదారులు దరఖాస్తు చేసుకోండి**

**-యాదాద్రి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఏ,జయరాజు**

**-న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి వి,మాధవిలత**

**భువనగిరి, ప్రజా స్వేచ్ఛ...**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ,సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో



మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి.మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం.ఉషశ్రీ,అదనపు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు,లక్ష్మి నారాయణ,చౌటుప్పల్ ఎ.సి.పి మధు సూదన్ రెడ్డి, యాదగిరిగుట్ట,ఎ.సి.పిశ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోర్టులో పెండింగులో ఉన్న క్రిమినల్ కేసుల పరిష్కారం,నాన్, బెయిలబుల్ వారంట్ల తామీలు మొదలగు అంశాలపై చర్చించి తగిన సూచనలు చేసారు. మరియు రాజీ పడదగు కేసులును లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించి తద్వారా, కేసుల పెండింగును జిల్లాలో,



తగ్గించటమెకాక, తీవ్ర నేరాల కేసులపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చని అంతేకాక సంఘంలో,సామరస్యాన్ని పెంపొందించటానికి తమ వంతు పాత్ర ఉంటుందని తెలిపారు. తదుపరి భువనగిరిలోని సబ్ జైలును న్యాయమూర్తులు సందర్శించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎ.జయరాజు ఖైదీలతో,ముఖా ముఖి జరిపి న్యాయ సహాయంపై,వారిని విచారించి, ఎవరికైనా న్యాయ సహాయం కావాల్సిన,వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించి మాధక ద్రవ్య నిషేధ చట్టం క్రింద ఉన్న ముద్దాయిలను ఉద్దేశిస్తూ మాధక ద్రవ్యాలకుబానిసలుగా కావటం,వ్యాపారం చేయటం నేరమని,ఇట్టి నేరాలకు పాల్పడినవరు చట్టం నుండి తప్పించుకోలేరని తెలియచేసి,జైలులో వారికి కల్పిస్తున్న వసతులు,జైలులో ఏర్పాటు,చేసిన ప్రిసన్

# బిజినెస్

## ఆ టాటా ఈవీ కార్ల ధరలు రిలీజ్.. వారే అసలు టార్గెట్..!




టాటా మోటార్స్ ఇటీవల హారియర్ ఈవీకు సంబంధించిన రియర్-వీల్ డ్రైవ్ వేరియంట్ల ధరలను ప్రకటించింది. ఈ ధరలు రూ.21.49 లక్షల నుంచి రూ. 27.49 లక్షల వరకు (ఎక్స్-షోరూమ్) ఉన్నాయి. అలాగే టాటా మోటర్స్ హారియర్ ఈవీ గురించి మరిన్ని వివరాలను వెల్లడించారు, ముఖ్యంగా ఈ మోడల్‌కు సంబంధించిన వేరియంట్ వారీగా రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. టాటా హారియర్ ఈవీ సింగిల్ మోటారుతో 65 కేడబ్ల్యూహెచ్, 75 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌లతో అందుబాటులో ఉంటుంది. 75 కేడబ్ల్యూహెచ్ యూనిట్ ద్వారా డ్యూయల్ మోటార్ సెటప్‌తో క్వాడ్ వీల్ డ్రైవ్ అందుబాటులో ఉంది. అలాగే హారియర్ ఈవీ 65 ఆర్‌డబ్ల్యూడీ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 538 కి.మీ.ల రేంజ్ ని అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. అలాగే హారియర్ ఈవీ 75 ఆర్‌డబ్ల్యూడీ ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్టంగా 627 కి.మీ.ల రేంజ్ ని అందిస్తుంది. అయితే వాస్తవ పరిధి దీనికి భిన్నంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వాస్తవంగా హారియర్ ఈవీ 65 కేడబ్ల్యూహెచ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ పై వాస్తవంగా 420 445 కిమీ పరిధిని అందిస్తుంది. 75 కేడబ్ల్యూహెచ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ 480-505 కిమీ పరిధిని అందిస్తుంది. అలాగే 75 కేడబ్ల్యూహెచ్ క్యూడబ్ల్యూడీ వేరియంట్ పై 460-490 కిమీని పరిధిని అందిస్తుంది. టాటా హారియర్ ఈవీ బ్యాటరీ ప్యాక్ పై జీవితకాల వారంటీతో వస్తుంది (రిజిస్ట్రేషన్ తేదీ నుంచి 15 సంవత్సరాలు). అంతేకాకుండా ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీకు సంబంధించిన సెకండ్ ఓనర్స్ కూడా 10 సంవత్సరాల/200,000 కి.మీ వారంటీ ప్యాకేజీని పొందవచ్చు.

## మహిళలకు అదిరిపోయే శుభవార్త.. భారీగా తగ్గిన బంగారం ధర



దేశంలో బంగారం ధరల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల తులం బంగారం ధర లక్ష రూపాయలకుపైగా ఉండగా, క్రమంగా దిగి వస్తోంది. గత నాలుగు రోజులుగా తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గిపోవడం, అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకోవడం వంటి అంశాలు ఈ ధరలపై ప్రభావం చూపాయి. గోల్డ్, సిల్వర్ కొనుగోలు చేసే వినియోగదారులకు ఇది ఊరట కలిగించే విషయం.జూన్ 28న సాయంత్రం 3 గంటల సమయానికి దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై 600 రూపాయలు తగ్గి తగ్గుముఖం పట్టి ప్రస్తుతం రూ.97,420 ఉంది. అదే 22 క్యారెట్ల ధరపై 550 రూపాయలు తగ్గి ప్రస్తుతం రూ.89,300 వద్ద కొనసాగుతోంది. ఇక కిలో వెండి ధర రూ. 1,07,800 వద్ద ఉంది. మెహతా ఎక్విటీస్ కమోడిటీస్ విభాగం వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలంత్రి మాట్లాడుతూ.."ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో బంగారం ధర పెరిగే అవకాశం తగ్గింది. ప్రపంచ మార్కెట్ల పుంజుకోటంతో పాటు ఇది ప్రధాన కారణం అని అన్నారు.ఈ తగ్గుదలకు ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముగిసినట్లు ప్రకటించడం. యుద్ధం జరుగుతున్నప్పుడు, బంగారం ధర చాలా వేగంగా పెరిగింది. ఎందుకంటే ఆ సమయంలో పెట్టుబడిదారులు భయం, అనిశ్చితి వాతావరణంలో సురక్షితమైన పెట్టుబడుల కోసం చూస్తున్నారు. అలాంటి సమయాల్లో బంగారం సురక్షితమైన ఎంపిక. కానీ ఈ యుద్ధం ముగిసిన వెంటనే, స్టాక్ మార్కెట్ పుంజుకున్న వెంటనే, పెట్టుబడిదారుల ఆసక్తి బంగారం నుండి స్టాక్‌ల వైపు మళ్లింది.

## పోకో సరికొత్త స్మార్ట్‌ఫోన్.. మార్కెట్లోకి ఎఫ్7 మాడల్

**న్యూఢిల్లీ,**


ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ పోకో.. ఎఫ్ సిరీస్‌లో భాగం గా తాజాగా దేశీయ మార్కెట్లోకి ఎఫ్7 మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 7550 ఎంఏహెచ్ బ్యాటరీతో తయారైన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రారంభ ధర రూ.29,999గా నిర్ణయించింది. 6.83 ఇంచుల 1.5కే అమోలెడ్ డిస్‌ప్లే, యూఎఫ్ఎస్ 4.1 స్టోరేజ్, 24 జీబీ(12 జీబీం12జీబీ) టర్బో ర్యామ్, స్నాప్‌డ్రాగన్-8ఎస్ జనరేషన్ 4, 90వాట్ల టర్బోచార్జింగ్, 22.5 వాట్ల రివర్స్ చార్జింగ్, 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 కెమెరా, ముందుభాగంలో 20 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా, అల్ట్రా స్నాప్‌షాట్ మోడ్ వంటి ఫీచర్స్‌తో




తీర్చిదిద్దింది.కేవలం ఈ ఫోన్ ఈ-కామర్స్ దిగ్గజాల్లో ఒకటైన ఫ్లిప్‌కార్ట్‌లో జూలై 1 నుంచి లభించనున్నది. 12జీబీం 256 జీబీ రకం ధర రూ. 29,999 గాను, 12జీబీ ం 512 జీబీ మాడల్ రూ.31,999గా నిర్ణయించింది. హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్బీ ఐ, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులతో తొలిరోజు కొనుగోలు చేసిన వారికి రూ.2 వేల డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంతోపాటు ఎక్స్చేంజ్ బోనస్ కింద మరో రూ.2 వేలు లభించనున్నాయి. అలాగే ఏడాదిపాటు రూ.10 వేల విలువైన స్క్రీన్ డ్యామేజ్ ప్రొటెక్షన్, ఏడాదిపాటు వ్యారెంటీని ఉచితంగా అందిస్తున్నది. దీంతో ఈ ఫోన్‌పై వ్యారెంటీ రెండేండ్లు పొందవచ్చును.

## పంత్‌ను ఊరిస్తున్న రికార్డులు.. దిగ్గజాల సరసన చేరుతాడా..!





ఇంగ్లండ్ గడ్డపై సెంచరీల మోతతో రిషభ్ పంత్ (Rishabh Pant) పలు రికార్డులను బద్దలు కొట్టాడు. లీడ్స్‌లోని హెడింగ్లే టెస్టు రెండు ఇన్నింగ్స్‌లో శతకాలు బాదిన రెండో వికెట్ కీపర్‌గా రికార్డు సృష్టించిన పంత్ మరిన్ని మైలురాళ్లకు చేరువలో ఉన్నాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గనుక ఈ డాషింగ్ బ్యాటర్ మూడంకెల స్కోర్ కొడితే దిగ్గజాల సరసన నిలుస్తాడు. వెటరన్ ప్లేయర్ రాహుల్ ద్రవిడ్ (Rahul Dravid) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్‌గా పంత్ పేరు రికార్డు పుస్తకాల్లో చేరుతుంది. మొత్తంగా ఏడో ఆటగాడిగా గుర్తింపు సాధిస్తాడీ చిచ్చరపిడుగు.టెస్టు క్రికెట్‌లో సూపర్ స్టార్‌గా ఎదుగుతున్న రిషభ్ పంత్‌కు విదేశాల్లో ఘనమైన రికార్డు ఉంది. 2022 పర్యటనలో ఇంగ్లండ్‌పై వంద కొట్టిన పంత్ ఈసారి కూడా తాను ఎంత ప్రమాదకరమో ఆతిథ్య జట్టుకు తెలియజేశాడు. లీడ్స్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కాడీ వికెట్ కీపర్. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులోనూ అతడు వంద కొడితే.. వరుసగా మూడు మ్యాచుల్లో సెంచరీ సాధించిన ఏడో క్రికెటర్‌గా చరిత్రకెక్కుతాడు.

**ద్రవిడ్ 2002లో..**

ఇంగ్లండ్‌పై వరుసగా మూడు మ్యాచుల్లో సెంచరీలు కొట్టిన పర్యాటక జట్టు ఆటగాళ్ల జాబితాలో ప్రస్తుతం ఆరుగురు ఉన్నారు. బ్రాడ్‌మన్ ద్రవిడ్, బ్రియాన్ లారా, చార్లెస్ జార్జ్ మెకర్టే, వారెన్ బార్డ్‌స్లే, డారిల్ మిచెల్ ఇదివరకూ ఈ రికార్డు నెలకొల్పారు. ద్రవిడ్ 2002లో ఇంగ్లండ్‌పై మూడు మ్యాచుల్లో శతకాలతో రెచ్చిపోయాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా 2022లో మార్ష్ ఈ ఫీట్ సాధించాడు.లీడ్స్‌లో ఇంగ్లండ్ బౌలర్లను ఉతికేసిన పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగులతో జట్టును ఆదుకున్నాడు. అయితే.. టెయిలెండర్ల వైఫల్యంతో స్టోక్స్ సేనకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించలేకపోయింది భారత్. ఆఖరి రోజు పేసర్లు విఫలం కాగా.. బెన్ డకెట్ సూపర్ సెంచరీకి జో రూట్ హాఫ్ సెంచరీ తోడవ్వగా 5 వికెట్ల తేడాతో గెలుపొందిన ఇంగ్లండ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## చెన్నైలో హాకీ వరల్డ్ కప్.. ఒకే గ్రూప్‌లో భారత్, పాకిస్థాన్

'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారత్, పాకిస్థాన్‌ల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇరుదేశాల మధ్య క్రికెట్ కాదు కదా.. ఇతర ఏ ఆట కూడా సాధ్యంకాని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో దాయాదిల మ్యాచ్ చూసే అవకాశం అభిమానులకు లభించింది. పురుషుల జూనియర్ హాకీ వరల్డ్ కప్ లో భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉండడమే అందుకు కారణం.తమిళనాడులోని చెన్నై, మధుర వేదికగా జరుగనున్న హాకీ వరల్డ్ కప్ షెడ్యూల్‌ను శుక్రవారం ప్రకటించారు. స్విట్జర్లాండ్‌లోని లసాన్నేలో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ హాకీ సమాఖ్య అధ్యక్షుడు తయ్యబ్ ఇక్రమ్ డ్రా తీశారు. అందులో..



గ్రూప్ బీలో ఇండియా, పాకిస్థాన్ టీమ్‌లతో పాటు చిలీ, స్విట్జర్లాండ్‌లకు చోటు దక్కింది.భారత్ ఆతిథ్యమిస్తున్న పురుషుల జూనియర్ హాకీ వరల్డ్ కప్ చెన్నైలో నవంబర్ 28న ప్రారంభం కానుంది. డిసెంబర్ 10 వరకూ జరగనున్న ఈ మెగా టోర్నీలో మొత్తం 24 జట్లు పోటీపడనున్నాయి. ఈ టీమ్‌లను ఆరు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఏలో జర్మనీ, దక్షిణాఫ్రికా, కెనడా, ఐర్లాండ్ జట్లు ఉండగా.. గ్రూప్ సీలో అర్జెంటీనా, న్యూజిలాండ్, జపాన్, చైనా పోటీ పడుతున్నాయి. గ్రూప్ డీలో స్పెయిన్, బెల్జియం, ఈజిప్ట్, నమీబియా ఉన్నాయి. గ్రూప్ ఈ నుంచి నెదర్లాండ్స్ మలేషియా, ఇంగ్లండ్, ఆస్ట్రియాలు .. గ్రూప్ ఎఫ్ నుంచి ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కొరియా, బంగ్లాదేశ్‌లు బరిలోకి దిగనున్నాయి.

# స్పోర్ట్స్

## మంధాన, చరణి జోరు..

### తొలి టీ20లో టీమిండియా భారీ విజయం!




ఐదు టీ20ల సిరీస్‌లో భారత మహిళల జట్టు అదిరే బోణీ కొట్టింది. ట్రెంట్‌బ్రిడ్జిలో ఇంగ్లండ్‌ను వణికిస్తూ విజయం సాధించింది. స్మృతి మంధాన(112) సూపర్ సెంచరీతో కొండంత స్కోర్ కొట్టిన టీమిండియా.. అనంతరం ప్రత్యర్థిని 113కే కట్టడి చేసి 97 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. స్పిన్నర్ శ్రీ చరణి(4-12) విజృంభణతో ఆతిథ్య జట్టు బ్యాటర్లు చేతులెత్తేశారు. అర్ధ శతకంతో పోరాడిన నాట్ సీవర్ బ్రంట్ ఔటైన కాసేపటికే ఇంగ్లండ్ కుప్పకూలింది. దాంతో, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.టీమిండియా నిర్దేశించిన భారీ ఛేదనలో ఇంగ్లండ్ ఆది నుంచి తడబడింది. పవర్ ప్లేలోనే రెండు వికెట్లు కోల్పయిన జట్టును కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్(66) ఆదుకుంది. సహచరులు విఫలం అయినా ఆమె దూకుడుగా ఆడి అర్ధ శతకం సాధించింది. కానీ, భారత బౌలర్లు వికెట్ల వేట కొనసాగించగా.. వచ్చినవాళ్లు వచ్చినట్టు పెవిలియన్ చేరారు.15వ ఓవర్ తొలి బంతికే నాట్ సీవర్‌ను శ్రీ చరణి ఔట్ చేసింది. అదే ఓవర్లో లారెన్ బెల్‌ను చరణి ఔట్ చేయడంతో భారత జట్టు 97 పరుగుల తేడాతో గెలుపొందింది.

**అకాశమే హద్దుగా..**

ఐదు టీ20ల సిరీస్ తొలిమ్యాచ్‌లోనే భారత మహిళల జట్టు భారీ స్కోర్ చేసింది. నాటింగ్‌హమ్‌లోని ట్రెంట్‌బ్రిడ్జ్ మైదానంలో కెప్టెన్, ఓపెనర్ స్మృతి మంధాన(112) అకాశమే హద్దుగా చెలరేగింది. ఈ ఫార్మాట్‌లో తొలి శతకంతో ఆమె గర్జించగా.. హర్లీన్ డియోల్(43) మెరుపు బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఈ ఇద్దరి విధ్వంసంతో టీమిండియా పొట్టి క్రికెట్‌లో టీమిండియా రెండో అత్యధిక స్కోర్ కొట్టింది. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 రన్స్ చేసిన మంధాన బృందం ప్రత్యర్థి ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది.




## హిలేరియస్‌గా అర్జున్ దాస్ బాంబు' టీజర్ విడుదల

తమిళ నటుడు అర్జున్ దాస్ ఒకవైపు సహాయక పాత్రలలో నటిస్తునే మరోవైపు హీరోగా నిలదొక్కుకుంటున్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం బాంబు. ఈ సినిమాకు విశాల్ వెంకట్ దర్శకత్వం వహిస్తుండగా.. రాజశేఖర్ కూతురు శివాత్మిక రాజశేఖర్ కథానాయికగా నటిస్తుంది. కాళి వెంకట్, నాజర్, అభిరామి, సింగంపులి, బాలశరవణన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్ బ్రో పిక్చర్స్ బ్యానర్‌పై సుధ సుకుమార్, సుకుమార్ బాలకృష్ణన్ నిర్మిస్తున్నారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కాళి వెంకట్ చనిపోయాడు అనుకుని అందరూ ఏడుస్తుంటే.. అతడు సడన్‌గా అపానవాయువు వదులుతుంటాడు. దీంతో అతడు చనిపోయాడా లేదా అనే తికమకలో పడతారు అతడి కుటుంబసభ్యులు. అయితే అసలు చనిపోయాడా లేదా.. ఒకవేళ చనిపోతే అలా ఎందుకు చేస్తున్నాడు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. హిలేరియస్‌గా సాగిన ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.




## 'కార్తి 29'లో నాని!

తమిళ కథానాయకుడు కార్తి తన 29వ చిత్రం కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సర్దార్ 2 సినిమాను కంప్లీట్ చేసిన కార్తి మరోవైపు వా వాతియర్ సినిమాకు కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. అయితే ఇవే కాకుండా ఇప్పుడు మరో ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టాడు. తన కెరీర్‌లో 29వ సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు తమిళ్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రంలో కార్తి మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఈ చిత్రంలో తెలుగు నటుడు నాని అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల నాని నటించిన హిట్ 3 సినిమాలో కార్తి అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే. హిట్ 4లో కార్తినే కథానాయకుడిగా నటించబోతున్నాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి మధ్య ఉన్న స్నేహబంధాన్ని దృష్టిలో పెట్టుకొని కార్తి 29లో నానిని భాగం చేయాలని చిత్రబృందం భావిస్తుందని సమాచారం.

## సమంతకు షాకిచ్చిన బాలీవుడ్..

### ఉన్న ఒక్క ఛాన్స్ పోయినట్టే !!

రెండేళ్ళ కింద విజయ్ దేవరకొండతో ఖుషీ సినిమాలో నటించాక.. టాలీవుడ్ వైపు చూడట్లేదు సమంత. పూర్తిగా ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టారు.. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ లాంటి సిరీస్‌లతో ముంబైకి మకాం మార్చేసారు స్యామ్. తాజాగా రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ చేస్తున్నారు. సిటాడెల్ సెట్స్‌పై ఉన్నపుడే.. రక్త్ బ్రహ్మాండ్ సిరీస్ అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ సిరీస్ కూడా రాజ్ డికేనే క్రియేట్ చేస్తున్నారు. ఏడాది కిందే మొదలుపెట్టిన ఈ సిరీస్ షూటింగ్ ఇప్పటికే చాలా వరకు పూర్తైంది. ఇన్‌డోర్ టాకీ అంతా పూర్తైందని.. ఔట్ డోర్ యాక్షన్ సీక్వెన్సుల కోసం రెడీ అవుతున్నట్లు తెలిపారు మేకర్స్. కానీ అంతలోనే ఈ సిరీస్ ఆగిపోయిందనే ప్రచారం మొదలైంది. ఎగ్జిగ్యూటివ్ ప్రొడ్యూసర్ కారణంగా కోట్ల రూపాయల స్కామ్ జరగడంతో రక్త్ బ్రహ్మాండ్‌ను ఆపేయాలని నెట్ ఫ్లిక్స్ నిర్ణయించుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ అది నిజం కాదని.. నెక్ట్స్ షెడ్యూల్‌లో సమంతతో పాటు ఆదిత్య రాయ్ కపూర్ జాయిన్ అవుతారని చెప్పారు రాజ్ డీకే. మరోవైపు శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత.. మా ఇంటి బంగారంతో త్వరలోనే ప్రేక్షకులను పలకరించబోతున్నారు.





## నితిన్ తమ్ముడి సినిమాకు 'ఏ' సర్టిఫికెట్

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

## శోభితతో వైవాహిక జీవితంపై తొలిసారి స్పందించిన నాగ చైతన్య



సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్న నాగ చైతన్య కొద్ది రోజులకి ఆమెకి విడాకులు ఇచ్చి తెలుగు అమ్మాయి శోభిత ధూళిపాళ్లని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న ఈ జంట ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా, తమ వైవాహిక బంధాన్ని బలంగా ఉంచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన నియమాలను పాటిస్తున్నామని పేర్కొన్నారు నాగ చైతన్య. ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు నాగ చైతన్య. వివాహం తర్వాత జీవితం ఎంతో ఆనందంగా సాగుతోంది. వృత్తిపరంగా మేమిద్దరం కూడా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ, మా బంధాన్ని కాపాడుకోవడానికి కొన్ని నియమాలను పాటిస్తున్నాం అని చెప్పుకొచ్చారు చైతన్య. హైదరాబాదులో ఉన్నప్పుడు ఉదయం మరియు రాత్రి భోజనాన్ని కలిసి చేయాలని నిర్ణయించుకున్నామంటూ చైతన్య వివరించారు. అలా చేయడం వలన మేమిద్దరం కలిసి ఎక్కువ సమయం గడిపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వారాంతాలలో మాత్రం తనకు ఇష్టమైనట్లుగా సమయం గడపడం, ఇంట్లో మూవీ నైట్ ప్లాన్ చేయడం, బయట షికార్లకు వెళ్లడం, లేదా ఇష్టమైన వంటకాలు ఆర్డర్ చేయడం , కలసి వండడం వంటివి చేస్తానని చెప్పారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492